

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ జీవగడ్డ

తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 79936 13224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 22-03-2026 సంపుటి :02 సంచిక : 164 పేజీలు :04 వెల : 3.00





## సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ

జగిత్యాల, మార్చి 21: కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ ముగిసింది. పార్టీ పెద్దల తీరుపై గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి.. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రులు.. ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చాలా సమయం జీవన్ రెడ్డితో చర్చలు జరిపిన మంత్రులు.. పార్టీలో ఆయనకు సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.


2 లో


ఇంటి పెద్ద దుర్మరణం పాలైతే.. ఆ కుటుంబం చిన్నభిన్నమవుతుంది! ఆర్థిక భరోసా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! తెలంగాణలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. రాష్ట్రంలో రేషన్ కార్డులు కలిగిన 1.15 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం వర్తించనుంది!


2 లో





- బడ్జెట్లో కొత్త పథకాలను ప్రకటించిన రేవంత్ సర్కార్
- సకల జనులపై వరాల జల్లులు
- రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం
- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- కుటుంబ పెద్ద ఏ కారణంతో మరణించినా పరిహారం
- పాఠశాల విద్యార్థులకు అల్పాహారంగా పాలు, రాగి జావ
- ఇంటర్ విద్యార్థులకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం
- పట్టాలపైకి ప్రభుత్వోద్యోగుల నగదు రహిత ఆరోగ్య పథకం
- దేశంలోనే తొలిసారిగా ఉద్యోగులకు ప్రమాద బీమా స్కీం
- ఉద్యోగి ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి 1.2 కోట్లు
- చేయూత పథకం కింద మరో రెండు లక్షల పింఛన్లకు ఓకే
- 'సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్'తో యువతకు ఉపాధి
- ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2000 ఉపకార వేతనం
- ఈ ఏడాది ఎక్సైజ్ నుంచి అదనంగా 4వేల కోట్లు పిండే ప్లాన్

# జీవన్ రెడ్డితో ముగిసిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ




జగిత్యాల, మార్చి 21:
కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ ముగిసింది. పార్టీ పెద్దల తీరుపై గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి.. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రులు.. ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చాలా సమయం జీవన్ రెడ్డితో చర్చలు జరిపిన మంత్రులు.. పార్టీలో ఆయనకు సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, వీరి బుజ్జగింపులు సఫలీకృతం అయినట్లుగా కనిపించడం లేదు.జీవన్ రెడ్డితో భేటీ అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. పార్టీ మారే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని జీవన్ రెడ్డిని కోరామని మంత్రి తెలిపారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా నిలబడే ఆలోచన చేస్తుందన్నారు. ఆయనతో చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. జగిత్యాల ప్రాంతానికి జీవన్ రెడ్డి పెద్దదిక్కు అని.. అభివృద్ధి కోసమే 10 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. జీవన్ రెడ్డి గురించి తెలంగాణ రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గొంతుకగా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి బాధపడితే తాము బాధపడినట్లేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జీవన్ రెడ్డితో గతంలో మాట్లాడారని మంత్రి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను జీవన్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ వివరాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి చెప్పారు.తన పట్ల పార్టీ పెద్దలు అనుసరిస్తున్న వైఖరిపై మంత్రుల వద్ద జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని అవమానాలు ఎదుర్కొంటూ పార్టీలో ఇంకా ఎందుకు కొనసాగాలని మంత్రులను ప్రశ్నించారు జీవన్ రెడ్డి. పార్టీలో గౌరవం లేనప్పుడు ఎందుకు ఉండాలని నిలదీశారు. దీంతో మీ సమస్యకు పరిష్కారం ఏంటని జీవన్ రెడ్డిని ప్రశ్నించారు మంత్రులు. స్పందించిన జీవన్ రెడ్డి.. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలను పక్కన పెట్టడమే తన సమస్యకు పరిష్కారమని మంత్రులకు తేల్చి చెప్పారు. ఇన్ని అవమానాలు భరిస్తూ పార్టీలో ఎందుకు ఉండాలని అడుగుతున్న తన కుమారులకు ఏం సమాధానం చెప్పాలని మంత్రులను అడిగిన జీవన్ రెడ్డి.. సారీ చెప్పి సమావేశాన్ని ముగించేశారు.

## గ్యాస్ కోసం జనం బారులు




హైదరాబాద్: వంట గ్యాస్ కష్టాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. రానున్న రోజుల్లో సిలిండర్లు దొరకడం కష్టమంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్ కావడంతో జనం గ్యాస్ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. శుక్రవారం బోయినపల్లి కేంద్రంలోని గ్యాస్ గోడౌన్ వద్ద వందలాది మంది వినియోగదారులు సిలిండర్ల కోసం క్యూలైన్‌లో నిల్చున్నారు.
టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్యంగా రెచ్చిపోయిన వైసీపీ మూక
గ్యాస్ కోసం జనం బారులు
గ్యాస్ బుక్ చేసినా నివాసాల వద్దకు గ్యాస్ సిలిండర్లు రాకపోవడంతో వినియోగదారుల్లో ఆందోళన పెరిగిపోయింది. దీంతో సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ముస్లింలు ఎక్కువగా గ్యాస్ గోదాం వద్ద క్యూకట్టారు.

# అందరికీ బీమా..ఆహార భీమా!

ఇంటి పెద్ద దుర్మరణం పాలైతే.. ఆ కుటుంబం చిన్నభిన్నమవుతుంది! ఆర్థిక భరోసా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! తెలంగాణలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. రాష్ట్రంలో రేషన్ కార్డులు కలిగిన 1.15 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం వర్తించనుంది!ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యార్థులు స్కూలుకు వెళ్లారనుకోండి! పొద్దున్నే అక్కడే అల్పాహారం పెడతారు! మధ్యాహ్నం భోజనం పెడతారు! 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' పేరిట ఆధునిక మౌలిక సదుపాయాలతో మంచి చదువు చెబుతారు! విద్యార్థులను స్కూలుకు తీసుకెళ్లి.. తీసుకొచ్చే రవాణా సదుపాయాలూ ఏర్పాటు చేస్తారు! ఈ మేరకు రేవంత్ సర్కారు మూడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టిందిప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నగదు రహిత ఆరోగ్య పథకం ఎట్టకేలకు పట్టాలకెక్కనుంది! దాదాపు 23.5 లక్షల మందికి ఈ పథకంలో లబ్ధి చేకూరనుంది. అంతేనా.. దేశంలోనే తొలిసారిగా ఉద్యోగులకు ప్రమాద బీమా పథకాన్నీ ప్రకటించింది! దురదృష్టవశాత్తూ, ఉద్యోగి ఎవరైనా ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబానికి రూ.1.2 కోట్ల పరిహారం దక్కనుందిరాష్ట్రంలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మూడో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అడుగడుగునా ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నా.. ప్రీ ప్రైమరీ విద్యార్థుల నుంచి వృద్ధుల వరకూ ప్రతి ఒక్కరిపైనా వరాలు కురిపించింది. ఆదాయం పెంచుకుంటూనే అభివృద్ధికి బాటలు పరుస్తున్నామని సంకల్పం చెప్పుకొంది. ఈ మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో; సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలిలో శుక్రవారం ప్రవేశపెట్టారు. "బడ్జెట్ అంటే సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు. ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. ప్రజల జీవన స్థితిగతుల మార్పుకు దోహదపడే లెక్కలు'' అని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న ఆయన.. అందుకు అనుగుణంగానే కీలక పథకాలను ప్రకటించారు. ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశానికీ సాధ్యం కాని రీతిలో, కనీవినీ ఎరుగని మహత్తర 'ఇందిరమ్మ జీవిత బీమా పథకాని'కి శ్రీకారం చుడుతున్నామన్నారు.పథకాలకు పెద్దపీటరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతోపాటు పాత, కొత్త పథకాలన్నింటికీ కలిపి ఈసారి ఏకంగా రూ.1,45,591 కోట్లను కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటికి కేవలం రూ.1,04,329 కోట్లను మాత్రమే కేటాయించగా.. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.41,262 కోట్లను అదనంగా కేటాయించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ.3,04,965 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. దీనికి రూ.19,269 కోట్లను పెంచి రూ.3,24,234 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను సమర్పించింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు కాగా; మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా ప్రతిపాదించారు. అంటే... పాత బడ్జెట్ కంటే కొత్త బడ్జెట్ 6.31 శాతం ఎక్కువ. బడ్జెట్లో సాగు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ రెండు రంగాలకే మొత్తం బడ్జెట్లో 26.66 శాతం నిధులు కేటాయించారు. ఇందులో వ్యవసాయం, సహకారం, పశు సంవర్థక, మత్స్య, సాగునీటిపారుదల వంటి రైతు సంబంధిత శాఖలకు 14.59 శాతం నిధులు; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా, శిశు సంక్షేమానికి 12.07 శాతం నిధులు కేటాయించడం విశేషం! రైతు సంబంధిత శాఖలకు రూ.47,323 కోట్లు కోటాయించారు. కానీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖలకు కేటాయించిన రూ.49,486 కోట్లతో పోలిస్తే.. రూ.2,163 కోట్లు తక్కువ. ఇక, సంక్షేమ శాఖలకు ఈసారి రూ.39,144 కోట్లను కేటాయించారు. 2025-26లో ఈ శాఖలకు కేటాయించిన రూ.36,941 కోట్ల కంటే.. ప్రస్తుత కేటాయింపులు రూ.2,203 కోట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం.

విద్య మూలమిదం జగత్!

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న విద్యా శాఖకు బడ్జెట్లో ఏకంగా రూ.26,674 కోట్లు కేటాయించారు. అనేక కొత్త పథకాలను ప్రకటించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి 33 జిల్లాల్లో 1,362 ప్రీ-ప్రైమరీ విభాగాలను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. రాబోయే విద్యా సంవత్సరంలో వీటిని 2,000 నుంచి 2,500 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించనున్నారు. ఇప్పటి వరకూ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే అందుబాటులో ఉంది. ఇకనుంచి, ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ వరకూ విస్తరించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నారు. అంతేనా.. ఇక నుంచి ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యార్థులకు అల్పాహార పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందజేస్తారు. అలాగే, ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలను 'తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు'గా మార్చి.. వాటిలో అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

ఉద్యోగులకు వరం

బడ్జెట్లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులపై వరాల జల్లు కురిపించారు. ప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు దాదాపు 23,51,000 మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రకటించారు. దీనిని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 421 ఎంప్యానెల్ ప్రైవేటు ఆస్పత్రుల్లో 1,998 రకాల చికిత్సలు/శస్త్ర చికిత్సలు అందించనున్నారు. దీనికి ఉద్యోగుల వాటా కింద రూ.528 కోట్లు, ప్రభుత్వ వాటా కింద రూ.528 కోట్లు.. మొత్తం రూ.1026 కోట్లను ఖర్చు చేయనున్నారు. అలాగే, ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.2 కోట్ల బీమా వర్తించనుంది. 60 ఏళ్ల వరకు రూ.10 లక్షల టర్మ్ లైఫ్ ఇన్స్యూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల కవరేజీ వర్తిస్తుంది. ఈ పథకం, 7.57 లక్షల ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తించనుంది.

యువతకు జయహో..

యువతకు బడ్జెట్లో కొత్త పథకం ప్రకటించారు. వారికి వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ, ఉపాధి లభించే ఆయా దేశాల భాషలపై శిక్షణ ఇప్పిస్తారు. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు సృష్టిస్తారు. వీసాలపై మార్గదర్శకత్వంతోపాటు అక్కడికి వెళ్లడానికి సహకారమూ అందిస్తారు. ఈ మేరకు సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను ప్రారంభించనున్నారు. దీనికి బడ్జెట్‌లో రూ.1,056 కోట్లను ప్రతిపాదించారు. అలాగే, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో శిక్షణ పొందుతున్న ట్రెయినీలకు ప్రతి నెలా రూ.2 వేలను ఉపకార వేతనాల రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్‌లో దీనికి రూ.80 కోట్లను కేటాయించింది.



# కేకేఆర్ నుంచి మొన్న హర్షిత్

## ఇప్పుడు ఆకాశ్ దీప్ ఔట్!

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2026 సీజన్ మరోవారంలో ప్రారంభం కానుంది. టైటిల్ గెలవడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు మరో షాక్ తగిలింది. గత వేలంలో తీసుకున్న ఆకాశ్ దీప్ కూడా లీగ్ నుంచి తప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాయం కారణంగా హర్షిత్ రాణా రూపంలో ఓ పేసర్‌ను కేకేఆర్ జట్టు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆకాశ్ దీప్ కూడా సీజన్ ఆడటం కష్టమనే వార్తలు వినిపిస్తున్నాయి.ఆకాశ్ దీప్ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో చికిత్స పొందుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌కు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అతడు కోలుకుని వచ్చి ఆడటం కష్టమేనని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2022లో తొలిసారి ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఆకాశ్... ఇప్పటివరకు ఆడింది కేవలం 14 మ్యాచులే కావడం గమనార్హం. గత ఐపీఎల్‌లో ఆకాశ్‌ను కోల్‌కతా జట్టు కోటి రూపాయలకే సొంతం చేసుకుంది. అతడికి గాయాలు కొత్తేమీ కాదు. గతంలోను పలు సందర్భాల్లో గాయాల కారణంగా మ్యాచులకు దూరమయ్యాడు.ఆకాశ్ దీప్ గైర్హాజరుపై కేకేఆర్ ప్రధాన కోచ్ అభిషేక్ నాయర్ స్పందించలేదు. కానీ, హర్షిత్ రాణా స్థానంలో మరొకరిని చూస్తామని వెల్లడించాడు. ఈనెల 17న ప్రారంభమైన శిక్షణ శిబిరంలో కూడా ఆకాశ్ దీప్ కనిపించలేదు. దీంతో బౌలింగ్ విభాగంపై ఆ జట్టు అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్ ప్రారంభానికి ముందే కేకేఆర్.. ముస్తఫిజుర్ రెహమాన్ స్థానంలో బ్లెస్సింగ్ ముజరబానీని జట్టులోకి తీసుకువచ్చి ఒక మార్పు చేసింది. కానీ అది మినహా, వారి పేస్ బౌలింగ్ వనరులు ఇప్పుడు బలహీనంగా కనిపిస్తున్నాయని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.











# అప్పుడలా-ఇప్పుడిలా

రణవీర్ సింగ్ 'ధురంధర్ 2'తో సాధించిన విజయం పట్ల పలువురు సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతన్ని అభినందిస్తున్నారు. అయితే రణవీర్ సింగ్ భార్య దీపికా పదుకొణే ఇంతవరకూ ఈ విషయమై ఎలాంటి కామెంట్ చేయకపోవడం ఇప్పుడు బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్'ధురంధర్ 2' తో మరో గ్రాండ్ విక్టరీని తన ఖాతాలో వేసుకున్నాడు. 'ధురంధర్' మూవీని మించిన విజయాన్ని ఈ సినిమా సాధిస్తుందని, ఈసారి రూ. 1500 కోట్ల గ్రాస్‌ను 'ధురంధర్ 2' కొల్లగొట్టడం ఖాయమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రెగ్యులర్ మూవీ గోయర్స్ మాత్రమే కాకుండా సినిమా రంగానికి చెందిన వారు సైతం 'ధురంధర్ 2' చిత్రాన్ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. తెలుగు స్టార్ హీరోలు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియచేస్తున్నారు. అయితే... ఇవన్నీ ఒక ఎత్తు కాగా, రణవీర్ సింగ్ భార్య, స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే ఈ సినిమా విజయంపై ఏం స్పందిస్తుందా? అని అందరూ ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే... డిసెంబర్ 5న 'ధురంధర్' చిత్రం విడుదల కాగానే దీపిక తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలిపారు. కానీ ఈసారి ఆమె వ్యూహాత్మక మౌనం పాటించడం వెనుక కారణం తెలియక ఆమె అభిమానులు సైతం మల్లగుల్లాలు పడుతున్నారు.ఇదివరకు రణవీర్ సింగ్ ఏ చిన్న విజయం సాధించినా, దేనిని అఛీవ్ చేసినా... దీపికా పదుకుణే వెంటనే స్పందించేవారు, భర్తను అభినందించేవారు. అయితే ఇపుడు ఇంత గొప్ప విజయాన్ని రణవీర్ అందుకున్నా... ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీపికా పదుకొణే కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉందని కొందరు అంటుంటే... వ్యక్తిగత కారణాల వల్ల ఆమె స్పందించలేదేమోనని మరి కొందరంటున్నారు. ఇంకొందరైతే... వీరి మధ్య ఏమైనా అభిప్రాయబేధాలు వచ్చి ఉండచ్చొని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే దీపికా పదుకొణే తన ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి కొన్ని ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొంటోందని, సినిమా విడుదలై రెండు రోజులే అయ్యింది కాబట్టి, ఈ వీకెండ్ లోపు ఆమె తన అభిప్రాయాన్ని చెప్పొచ్చని మరికొందరు అంటున్నారు. చూద్దాం... ఏం జరుగుతుందో!

